రైతులకు ఇబ్బంది లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జూలై 18 : రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణ మాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో రైతు రుణ మాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 56,217 మంది రైతుల ఖాతాలో రూ. 282.98 కోట్ల నగదు వేసి వారి రుణాలను మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రూ. 2లక్షల రుణమాఫీ చేయనున్నట్లు చెప్పారు. మొదటి విడుతలో లక్ష లోపు బకాలున్న రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు. బ్యాంకర్లు రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని చెప్పారు. 2023 డిసెంబర్ 9 వరకు బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకొని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు రుణ మాఫీ వర్తిస్తుందన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, వ్యవసాయ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత :ఎంపీఐ జిలానీ

మొక్క నాటుతున్న ఎంపీఐ జిలానీ

కోదాడటౌన్, జూలై 18 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు విరివిగా మొక్కలు నాటాలని కోదాడ ఎంపీఐ జిలానీ, మైహోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోక్ అన్నారు. గురువారం మైహోమ్ ఎస్టేట్‌లో నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 300 మొక్కలను నాటారు. కార్యక్రమంలో భాస్కర్, ముత్యాలు, విష్ణువర్ధన్‌రావు, బాలు, ప్రవీణ, పోలీసులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో విగ్రహాల ఊరేగింపు

అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

నేరేడుచర్ల, జూలై 18 : నేరేడుచర్ల పట్టణంలో నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతిష్ఠించనున్న స్వామివారి పంచలోహ విగ్రహాన్ని గురువారం పట్టణంలో ఊరేగించారు. పట్టణానికి చెందిన వ్యాపారి కొణతం కృష్ణారెడ్డి ఆలయ నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా ఇవ్వగా దాతల సహకారంతో రూ. 1.5 కోట్లతో ఆలయాన్ని నిర్మించారు. ఆగస్టు 19న ఆలయంలో అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు ఇతర దేవతా మూర్తుల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, ఎస్ఐ రవీందర్ నాయక్, సీపీఎం, సీపీఐ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, ధూళిపాళ్ల ధనుంజయనాయుడు, మత్స్యకార్మిక సొసైటీ చైర్మన్ పేరబోయిన వీరయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తాళ్ల సురేశ్‌రెడ్డి, నాయకులు యారవ సురేశ్, కొణతం కృష్ణారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

20న సూర్యాపేటలో బీసీ కులగణన సాధన యాత్ర సభ

● బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 18 : ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే బీసీ కుల గణన సాధన యాత్ర సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ కోరారు. గురువారం స్థానిక మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీ కుల గణన చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఈ నెల 14న కామారెడ్డిలో ప్రారంభించిన కుల గణన సాధన యాత్ర ఈ నెల 20న సూర్యాపేటకు వస్తున్న సందర్భంగా స్థానిక త్రివేణి ఫంక్షన్‌హాల్లో సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు భూపతి నారాయణగౌడ్, అక్కెనపల్లి జానయ్య, నిత్ర సంపత్‌నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులను పంపిణీ చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్ , జూలై 18 : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆర్డీఓ శ్రీనివాసులు, గురువారం రైతు వేదికలో అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి, తాసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, మంగ, కవిత, డీటీ కమలాకర్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు ఆర్థిక సాయం

నేరేడుచర్ల, జూలై 18 : పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ ఇంజమూరి మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. అతడికి తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నుంచి మంజూరైన రూ. 10వేల చెక్కును గురువారం సంఘం నాయకులు అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కూసుకుంట్ల లాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి బండారు లాలు, జిల్లా మీడియా ఇన్‌చార్జి నగేశ్, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

పాస్‌పోర్టు పోయినది

నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ఆరె శరన్ సింహ్మగౌడ్, తండ్రి ఆరె స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన నేను నాయొక్క పాస్‌పోర్ట్ నెంబర్ P5058217 కలదు. నేను యాదగిరిగుట్ట పట్టణంలో బైక్‌పై వెళ్తున్న సమయంలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయింది. కావున ఎవరికైన దొరికినచో ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. ఫోన్ నెంబర్ 8520006670.

NLG-

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325763-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ బ్యూరో కార్యాలయం, (పాత చర్లపల్లి, మండ నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777631
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777631

ఘనంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

● కేక్ కట్‌చేసి స్వీట్ల పంపిణీ

● రక్తదానాలు, అన్నదానాలు, దుస్తుల పంపిణీ


రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే కిశోర్

అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

సూర్యాపేట టౌన్, జూలై 18 : మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా వైభవంగా జరుపుకొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అన్న దానాలు, రక్తదానాలు, పండ్లు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్‌తో కలిసి భారీ కేక్ కట్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కోర్టు చౌరస్తాలో సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, సుమారు100 మంది రోగులకు, అనాథలకు భోజన ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, గండూరి ప్రకాశ్, గుర్రం సత్యనారాయణరెడ్డి, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, వెంపటి సురేశ్, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, కక్కిరేణి నాగయ్య, బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్లు ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, కల్లెట్లపల్లి శోభన్, యరకల కౌషిక్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీను, మద్దికుంట్ల చింటూ, నరేందర్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా సంబురాలు

● ఆత్మకూర్.ఎస్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ కేక్‌కట్ చేశారు. అనంతరం నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, నాయకులు మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల రాజేంద్రప్రసాద్, మిర్యాల వెంకటరెడ్డి, బెల్లంకొండ యాదగిరి, ఎడవల్లి ముత్తయ్య, సానబోయిన సుధాకర్, దావీద్ పాల్గొన్నారు.

● పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగేంధర్, మాజీ జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమములో నాయకులు రాధాకృష్ణ, బాదే ధర్మయ్య, నర్సయ్య, సతీశ్, బిట్టు నాగేశ్వర్‌రావు, నాగార్జున, మామిడి అంజయ్య, శ్రీను, జగన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● మఠంపల్లి : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మాజీ మండలాధ్యక్షుడు కోలాహలం కృష్ణంరాజు, మాజీ సర్పంచులు కోలాహలం లక్ష్మీనరసింహరాజు, పాండునాయక్, మాజీ ఎంపీటీసీ కుందూరు వెంకటరెడ్డి, భూక్య నాగు నాయక్, మామిడి శ్రీను, హరిచంద్‌నాయక్, చిన్నపంగు రాజీవ్ పాల్గొన్నారు.

● గరిడేపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రేమ్‌లావెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి, నాయకులు మాశెట్టి శ్రీహరి, రాంసైదులు, సుధీర్, ప్రసాద్, విజయ్, శ్రీను, పెండెం వీరయ్యగౌడ్, పి.అంజి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు, మన్సూర్ అలీ, రాజ్‌మహ్మద్, వినోద్, హుస్సేన్ పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్ : పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకుడు కేఎల్ రెడ్డి, బీఆర్ఎస్ కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్, నాయకులు అలీ, కొండారెడ్డి, భాస్కర్‌రెడ్డి , నరసింహారావు, రవి, గోపి, రామకృష్ణ , మల్లేశ్ పాల్గొన్నారు.

● తిరుమలగిరి : మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● తుంగతుర్తి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తునికి సాయిలు, మల్లెపాక వెంకన్న, చింతకుంట్ల మనోజ్, తడకమల్ల రవి కుమార్, ఆంగోతు నరేశ్, లకావత్ యాకూనాయక్, గోపగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

● నాగారం : నాగారం మండల కేంద్రంతో పాటు డి.కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పటాకులు కాల్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, నాయకులు చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్‌కుమార్, రామ్‌రెడ్డి, కన్నబోయిన మల్లేశ్, రాములు, ఎల్లయ్య, సోమయ్య, వెంకన్న, సోమలింగం, యాదగిరి, మహేందర్, నాగయ్య, పద్మయ్య పాల్గొన్నారు.

● మద్దిరాల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, నాయకులు వడ్డాణం మధుసూదన్, పాతూరి లింగారెడ్డి, జిలకర చంద్రమౌళి, దామెర్ల వెంకన్న, శిరంశెట్టి వెంకన్న, మల్లాల నర్సయ్య, సుంచు అవిలయ్య, ఫరీద్, రామ్మూర్తి పాల్గొన్నారు.

● నూతనకల్ : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు, మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్, బిక్కి బుచ్చయ్య, రేసు వెంకటేశ్వర్లు, మహేశ్వరం మల్లికార్జున్ పాల్గొన్నారు.

● అర్వపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అర్వపల్లి యోగానంద లక్ష్మి, నర్సింహస్వామి ఆలయంలో మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కడారి నరేశ్, కందుల దశరథరామారావు, వెంకన్న, నాయకులు పెద్దయ్య, ప్రభు, రాజలింగం, యుగంధర్, సుందర్, సైదులు, ఊషయ్య, మిర్యాల వెంకన్న పాల్గొన్నారు.

నేరేడుచర్ల : స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైతులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ మార్కండేయ, నాయకులు పాల్గొన్నారు.

సూర్యాపేట పట్టణంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాళ్లు

నాగారంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు

లండన్ పర్యటనలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

లండన్‌లో కుటుంబ సభ్యులతో మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, జూలై 18 : మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి లండన్‌లోని వార్విక్ యూనివర్సిటీలో చదివి పట్టభద్రుడయ్యాడు. గురువారం యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. అక్కడి ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ శాఖ సభ్యులు జగదీశ్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి బొకే అందించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ సెల్ ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి, అధికార ప్రతినిధులు రేటినేని రవికుమార్, పులుసు ప్రదీప్, బుడగం సురేశ్, భువనగిరి నవీన్ పాల్గొన్నారు.

కళాశాల నిధుల గోల్‌మాల్‌పై డీఐఈఓ విచారణ

ఆత్మకూర్.ఎస్, జూలై 18 : మండలంలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి నిధులు దుర్వినియోగమైనట్లు వచ్చిన ఆరోపణలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కృష్ణయ్య గురువారం కళాశాలలో విచారణ చేపట్టారు. 2016 నుంచి కళాశాలకు వచ్చిన అభివృద్ధి నిధులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలకు పెద్ద మొత్తంలో నిధులు రాలేదన్నారు. కళాశాల ఖాతా నుంచి రూ. 3లక్షలు దుర్వినియోగమైనవి కళాశాలకు సంబంధించిన నిధులు కాకపోవచ్చని, ప్రైవేట్ వ్యక్తుల లావాదేవీలు అయి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రాకేశ్‌కుమార్ ఉన్నారు.

20 వరకు తాగునీటి సరఫరాలో అంతరాయం

బొడ్రాయిబజార్, జూలై 18 :మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఈ నెల 20వరకు అంతరాయం కలుగుతుందని భగీరథ ఈఈ అరుణాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలేరు జలాశయం నుంచి చిల్పకుంట్ల, చందుపట్ల నీటి శుద్ధి కేంద్రాలకు నీటిని అందించే కాల్వల్లో నీటిమట్టం కనీస స్థాయికి పడిపోవడంతో ఈ నెల 18, 19 తేదీల్లో పూడిత పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. చిల్పకుంట్ల పరిధిలోని 168 గ్రామాలు, నూతనకల్‌లో 33, మద్దిరాలలో 27, తుంగతుర్తిలో 48, నాగారంలో 21, జాజిరెడ్డిగూడెంలో 39, చందుపట్ల పరిధిలోని 185 గ్రామాలు సూర్యాపేటలో 30, చివ్వెంలలో 69, మున్సిపాల్టీ విలీన గ్రామాలు 24, ఆత్మకూర్.ఎస్‌లో 58, మోతెలో 4 గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని నిలిపివేయనున్నట్లు తెలిపారు.

21న ఉమ్మడిజిల్లా క్రికెట్ జట్టు ఎంపిక

బొడ్రాయిబజార్, జూలై 18 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆదేశానుసారం నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న మిర్యాలగూడలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ నాయిని శ్రీనివాస్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యానగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో అండర్ 25, అండర్ 19, అండర్ 16 జట్ల ఎంపికకు సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ట్రయల్స్‌లో పాల్గొనేందుకు ఆసక్తిగల క్రీడాకారులు ఈ నెల 21న మధ్యాహ్నం 1.30 వరకు తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం, స్కూల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు క్రికెట్ కిట్ వెంట తెచ్చుకోవాలని, వివరాలకు సెల్ : 9490999316 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మోతె, జూలై 18 : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 66 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కులు అందించినట్లు తెలిపారు. కల్యాణక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రూ. లక్షతో పేదలపై ఆడబిడ్డల పెండ్లి భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సంఘమిత్ర, మాజీ జడ్పీటీసీ పందిలపల్లి పుల్లారావు, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కీసర సంతోశ్‌రెడ్డి, నూకల మధుసూదన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● సూర్యాపేట డీఎస్పీ రవి

సూర్యాపేట : మాట్లాడుతున్న డీఎస్పీ రవి

సూర్యాపేట అర్బన్, జూలై 18 : యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూర్యాపేట డీఎస్పీ గొల్లూరి రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం ఇంజినీరింగ్ కళాశాలలో డ్రగ్స్ కమిటీని వేశారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ గుడిపాటి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, పోలీసులు, పాల్గొన్నారు.

చింతలపాలెం : స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ఎస్ఐ సైదిరెడ్డి అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

తిరుమలగిరి : సైబర్ నేరాలు, మత్తు పదార్థాల పట్ల అప్రమత్తతపై మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రములో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పెన్‌పహాడ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

'గురుకుల విద్యార్థులకు భద్రత కల్పించాలి'

పాలకవీడు, జూలై18 : గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థుల భద్రతపై ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ యూత్ నాయకుడు సతీశ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గురుకులాల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు మృత్యువాత పడ్డారన్నారు. దాంతో త